Regd. No. H. 18. ఏడిప్రతి 30 పైసలు శుక్రవారం 11-2-72

సిలోన్ యాత్ర
భారత్ శ్రీవే ట్రావెల్సువారిచే మార్చి
మొదటివారంలో రెండవసారిగా
నెల్లూరునుండి బయలుదేరును.
రాను పోను - స్టీమరు - ట్రాన్సుపోర్టు
సైట్ సీయింగ్ రూ. 350 లు.
శ్రీకృష్ణా ఫ్యాన్సీ అండ్
బుక్ సెంటరు
10/563 ట్రంకురోడ్డు – నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 6

12-2-72 శనివారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
There was a
Crooked Man
ఖైదీల దోపిడి
కిక్కడగలవారియొక్క వీరోచితమైన
దొంగతనాలు, దొపిడీలతో నిండిన
సస్పెన్స్ చిత్రం-కలర్.

# ఓటరి అభ్యర్థులు : గట్టి పోటీలు

## ఇది పార్టీపోరాటంకాదు, నాయకుల కుమ్ములాట!

కాంగ్రెస్ అభ్యర్థులు పోటీవాళ్ళు కావడంతో పోటీలు బలమైనవైపోయాయి. పార్టీ పోరాటంగా వుండవలసింది నాయకుల కుమ్ములాటగా తయారైంది. వెంకటగిరి మొదలు ఉదయగిరి వరకు చూస్తే, కాంగ్రెస్‌కు నమ్మకమైన నియోజకవర్గమేది అనిపిస్తుంది. ఆఖరుకు ఇందిరమ్మ చెప్పిన అంతరాత్మ సూత్రాన్ని అనుసరించడం తప్ప గత్యంతరం లేదా అనిపిస్తుంది.

ముఖ్యమైన ఏ నియోజకవర్గంలోను ముఖ్యమైన ఏ ప్రత్యర్థి శుక్రవారం మధ్యాహ్నం వరకు వుపసంహరించుకోలేదు. ఎవరు వైదొలగుతారో, ఎవరు కొనసాగుతారో ఇక మూడుగంటలు పోతేకాని తెలియదు. కాని ఇప్పటి వాతావరణాన్నిబట్టి పరిస్థితిలో పెద్దగా మార్పుండకపోవచ్చు ననిపిస్తుంది. నాయకులనువునే వాళ్ళు వేయించిన నామినేషన్లు, నాయకుల వల్లనే వుపసంహరణకావాలి. వారిలో ఆ ఉద్దేశ్యమే లేనప్పుడు మార్పుకు అవకాశమేది?

ఇంకో విడ్డూరమైన విషయం కాంగ్రెస్ అభ్యర్థులనైతే పదకొండు స్థానాలకు పెట్టారుకాని, ఎన్నికలు నడపడానికి సంస్థ ఏది? లేద్కుమ్మలేరి? ఆడ్‌హాక్ కమిటీ అతుకుల బొంత. అడ్‌హాక్ కమిటీలోని ముఖ్యులే

—కొరవ 7 వ పేజీలో



గురితప్పింది



సుడితిరిగింది

రాపూరు నియోజకవర్గ

## ఓటరు మహాశయులకు విజ్ఞప్తి




మహాశయులారా!

శాసనసభ ఎన్నికలలో రాపూరు నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్ఠానవర్గం నన్ను నియమించింది. మన ప్రియతమ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలో దేశం సోషలిస్టు గమ్యంవైపు పురోగమిస్తున్నది. అందుకు అనుగుణంగా రాపూరువంటి వెనుకబడిన ప్రాంతాన్ని మలచుకొని అభివృద్ధికి పాటుపడడానికి వుత్సాహంతో సోషలిస్టు మార్గంలో కృషిచేయాలన్న దృఢసంకల్పంతో నేను మీ ముందుకు వస్తున్నాను.

నా వయస్సు పెద్దదికాకున్నా, నా కొద్దిపాటి రాజకీయజీవితంలో సమాజంలో అట్టడుగునవున్న శ్రామికుల, మధ్యతరగతులవారి శ్రేయస్సుకోసం, వారి సమస్యల పరిష్కారంకోసం శక్తివంచనలేకుండా కృషిచేశాను.

రాపూరు నియోజకవర్గ ప్రతినిధి ప్రజానీకానికి సన్నిహితుడుగా వుండాలి; ప్రజాసమస్యలకోసం చిత్తశుద్ధితో పోరాడగలిగినవాడుగావుండాలి; సాధించగలిగినవాడుగానూ వుండాలి. అభివృద్ధిఅంటేఏమిటో అట్టే తెలియని మెట్టప్రాంతానికి ప్రాతినిధ్యంవహించేవ్యక్తి కేవలం రాజకీయ చదరంగంలో తలమునకలయ్యేవాడుకారాదు. ఈ ఉద్దేశ్యంతోనే నేను రాపూరు నియోజకవర్గ అభ్యర్థిగా నియోజకవర్గ అభివృద్ధికి త్రికరణశుద్ధిగా కృషిచేయగలనని మనవిచేసుకొంటున్నాను.



మీ ప్రతినిధినయి భోగభాగ్యాలు, పదవీ సౌభాగ్యాలు పొందాలనికాకుండా మీ సేవకుడుగా కృషి చేయాలని ఆశిస్తున్నాను.

కాబట్టి యీ ఎన్నికలో నాకు మీ సంపూర్ణ సహకారం అందజేయమని నన్ను మీ ప్రతినిధిగా ఎన్నికచేయమని ప్రార్థిస్తున్నాను.

భవదీయుడు,
యల్. వి. కృష్ణారెడ్డి.

ఆవు దూడ గుర్తుకే మీ ఓటు వేయప్రార్థన

# గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ

## ఓటరుమహాశయులకు విజ్ఞప్తి

నేను మన నియోజకవర్గమునకు ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేయుచున్నాను. తమ పవిత్రమైన ఓట్లను నాకిచ్చి నాకు ఘనవిజయము చేకూర్చి ప్రజాసేవచేసే మహద్భాగ్యము కల్పించవలసినదిగా ప్రార్థన.



తమ విధేయుడు

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి

B. A., B. L.,

Space Donated by T. Ramaraghava Reddy.



## సంతోషకరమైన శుభవార్త!

అందమైన ఫర్నిచరు, విశాలమైన గదులు, మరియు

ఏర్‌కండిషన్డు రూములు, అటాచ్‌డ్ బాత్‌రూము సౌకర్యములతోకూడి

అన్నిటిమించి ఆదరపూర్వకమైన

పూర్ణావారి విధేయతతోకూడిన

సర్వీసుతో విలసిల్లే

# "పూర్ణ లాడ్జి"

## 19-2-72 తేది ప్రారంభించడమగునని

సంతోషపూర్వకముగా తెలియచేయుచున్నాము.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)